మహాన్ న్యూస్

## పలువురుకి నివాళి అర్పించిన డాక్టర్ మొండితోక జగన్మోహనరావు గారు.



నందిగామ పట్టణం లో పట్టణ ప్రముఖులు దివి మంగనాధచార్యులు గారి సతీమణి బౌతిక కాయనికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. నందిగామ మండలం రామిరెడ్డిపల్లి గ్రామం లో పార్టీ సీనియర్ నాయకులు లగడపాటి వీరయ్య గారి సతీమణి బౌతికాకాయని కి మాజీ శాసన సభ్యులు డాక్టర్ మొండితోక జగన్మోహనరావు గారు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. వీరులపాడు గ్రామం లో పార్టీ కార్యకర్త పెరుమాళ్ళపల్లి అన్నారావు గారి అకాల మరణానికి చింతిస్తూ ఆయన బౌతిక కాయనికి మాజీ శాసన సభ్యులు డాక్టర్ మొండితోక జగన్మోహనరావు గారు పార్టీ నాయకులతో కలసి పూలమాలలు నివాళి అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు..

## భాస్కర్ రెడ్డి దంపతులు స్వాగతం పలికిన కాంగ్రెస్ పార్టీ నాయకులు






**మహాన్ న్యూస్ ప్రతినిధి అయిల్ల నర్సింహా గౌడ్ మహేశ్వరం మే 13** తేదీ 13 మే 2026 బుధవారం రోజున ఉదయం రంగారెడ్డి జిల్లా శంషాబాద్ రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సభ్యులు. మహేశ్వరం నియోజకవర్గ సీనియర్ నాయకులు దీప భాస్కర్ రెడ్డి.మరియు గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ రామకృష్ణాపురం మాజీ కార్పొరేటర్ దీప సురేఖ రెడ్డి గారికి హృదయపూర్వక స్వదేశ గామణ ఆహ్వానం పలికిన తెలంగాణ ముదిరాజ్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాకి ఈశ్వర్ ముదిరాజ్. కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం పట్టణ శాఖ అధ్యక్షులు బంగారుగల్ల లాజర్ మహేశ్వరం ముస్లిం వెల్ఫేర్ సొసైటీ మండల అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం పట్టణ శాఖ ప్రధాన కార్యదర్శి షేక్ హాజీ బాబా. కోళ్ల పడకల్ గ్రామ సర్పంచ్ చేపంగి ప్రవీణ్. పోరండ్ల గ్రామ ఉపసర్పంచ్ పాండు ముదిరాజ్. సీనియర్ నాయకులు నందిగామ నరసింహ. వార్డ్ సభ్యులు రమేష్. మహేశ్వరం యువ నాయకుడు ఏపూరి నరసింహ తదితరులు ఘనంగా శాలువా లతో సన్మానం చేసి పూలమాలలతో సత్కరించి ఘనంగా స్వాగతం పలికారు తమ నలభై రోజుల అమెరికా పర్యటనను విజయవంతంగా ముగించుకున్నారు. గత నలభై రోజులుగా అమెరికాలోని వివిధ నగరాల్లో పర్యటించిన దంపతులు, ఉదయం శంషాబాద్ విమానాశ్రయం హైదరాబాద్‌కు చేరుకోనున్నారు. కావున మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, స్నేహితులు, పెద్ద ఎత్తున పాల్గొని స్వాగతం పలికడం జరిగింది. ఈ సందర్భంగా భాస్కర్ రెడ్డి గారు మీడియాతో మాట్లాడుతూ అమెరికాలోని వివిధ నగరాల్లో పర్యటించిన సమయంలో అక్కడ నివసిస్తున్న తెలుగు వారు మరియు కాంగ్రెస్ పార్టీ మద్దతుదారులతో సమావేశమైనట్లు ఆయన తెలిపారు. గడిల పాలన ముగిసింది: గత ప్రభుత్వంలో కొనసాగిన గడిల పాలన మరియు ఫామ్‌హౌస్ సంస్కృతికి స్వస్తి పలికి, తెలంగాణలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో 'ప్రజాపాలన' సాగుతుండటం పట్ల ప్రవాస భారతీయులు అత్యంత సంతోషం వ్యక్తం చేస్తున్నారు. రేవంత్ రెడ్డి గారు చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలు ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగు వారిని ఆకర్షిస్తున్నాయి. పారదర్శకమైన పాలన పట్ల వారు పూర్తి విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్రంలో నెలకొన్న సానుకూల వాతావరణం చూసి, తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు మరియు రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వాములు అయ్యేందుకు ఎంతోమంది ఎన్ఆర్ఐలు ఆసక్తి చూపుతున్నారని ఆయన వివరించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం పట్టణ శాఖ తరఫున శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.

## చరణ్ కౌశిక్ యాదవ్ ప్రమాణ స్వీకరణ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే శ్రీ కూన శ్రీశైలం గౌడ్ కాంగ్రెస్.







**మహాన్ న్యూస్ మే 13 మేడ్చల్ జిల్లా ప్రతినిధి రవీందర్ గౌడ్ కుర్ర.** ఈరోజు ముసబ్ ట్యాంక్ విజయనగర్ కాలనీలో గల కార్యాలయంలో తెలంగాణ లైవ్ స్టార్ డెవలప్మెంట్ ఏజెన్సీ చైర్మన్ పదవి బాధ్యతలు చేపట్టిన చరణ్ కౌశిక్ యాదవ్ కి శుభాకాంక్షలు అభినందనలు తెలిపిన కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీ కూన శ్రీశైలం గౌడ్. అనంతరము వారు మాట్లాడుతూ ఈరోజు పదవి బాధ్యతలు చేపడుతున్న చరణ్ కేశవ యాదవ్ భవిష్యత్తులో మరిన్ని ఉన్నంత పదవులు చేపట్టాలని అదేవిధంగా తనకు కేటాయించిన కార్పొరేషన్ అభివృద్ధికి పాటుపడాలని వారిని ఆకాంక్షించారు.. అదేవిధంగా కొంపల్లి నివాసి అయిన గడ్డం రాజేందర్ రెడ్డి గృహప్రవేశ వేడుకల్లో ఆయన పాల్గొని, పలు వివాహ శు భకార్యాలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శు భాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు జిమ్మి దేవేందర్, షాకీర్, వేణు సంజీవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నీట్ యూజీ-2026 పరీక్ష ప్రశ్నాపత్రం లీక్ కేసులో ప్రధాన నిందితుడు అరెస్టు..!




**హైదరాబాద్ : మే : ( మహాన్ న్యూస్ )** రాజస్థాన్‌కు చెందిన మనీష్ యాదవ్‌ను అరెస్టు చేసిన పోలీసులు.. ఈ కేసులో ఇప్పటివరకు 15 మందిని అరెస్టు చేసిన పోలీసులు. నాసిక్‌లో పేపర్ జిరాక్స్ తీసినట్లు గుర్తింపు.. నీట్ పరీక్షకు సుమారు 48 గంటల ముందే పేపర్ లీకైనట్లు నిర్ధారణ. మహారాష్ట్ర, హర్యానా, బిహార్, ఉత్తరాఖండ్, కశ్మీర్, కేరళంకు విస్తరించిన పేపర్ లీక్ నెట్‌వర్క్.

## నిర్మల్ జిల్లా నర్సాపూర్ మండల కేంద్రంలో ఈరోజు గౌరవ నిర్మల్ శాసన సభ్యులు శ్రీ ఏలేటి మహేశ్వర్ రెడ్డి గారి చేతుల మీదుగా కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కుల పంపిణీ



**మహాన్ న్యూస్ తెలుగు దినపత్రిక.** తేదీ. 13/5/2026 నిర్మల్ జిల్లా ప్రతినిధి నల్లోల్లా లక్ష్మణ్. మరియు హెల్త్ సబ్ సెంటర్ భూమి పూజ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీకాంత్ గారు, సర్పంచ్ ఇంద్రకరణ్ రెడ్డి గారు బిజెపి మండల అధ్యక్షులు బర్కుంట నరేందర్ గారు, సర్పంచ్ ప్రవీణ్ నాయకులు అర్జున్ సింగ్,దత్తూరం, రాజేందర్, సుధాకర్, హరిలాల్, శ్రీకాంత్ రెడ్డి, సాయికృష్ణ, చిన్ని, విజయ్ లు పాల్గొన్నారు.

## పలు శుభకార్యక్రమాలలో పాల్గోని వారికి శుభాకాంక్షలు తెలియజేసిన మాజీ శాసన సభ్యులు డాక్టర్ మొండితోక జగన్మోహనరావు గారు.




13/05/2026, బుధవారం. చందర్లపాడు మండలం కాంద్రపాడు గ్రామం లో గుణ్ణం పున్నారెడ్డి గారి కుమార్తె వివాహ వేడుక కార్యక్రమం లో పాల్గోని వధూవరులను ఆశీర్వదించి వారి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. నందిగామ పట్టణం లోని డాక్టర్ బాబు జగజ్జీవనరామ్ భవన్ నందు 18వ వార్డు పార్టీ నాయకులు పట్టా శ్రీను గారి సోదరుని మనుమడు, మనుమరాలు ల నూతన వస్త్రా బహుకరణ కార్యక్రమం లో మాజీ శాసన సభ్యులు డాక్టర్ మొండితోక జగన్మోహనరావు గారు పార్టీ నాయకుల తో కలసి పాల్గోని చిన్నారులను ఆశీర్వదించి వారి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేసారు..

## భవాని నగర్ నివాసితుల పెళ్లికి హాజరైన శ్రీ కొలను హనుమంత రెడ్డి కాంగ్రెస్.



**మహాన్ న్యూస్ మే 13 మేడ్చల్ జిల్లా ప్రతినిధి రవీందర్ గౌడ్ కుర్ర.** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం భవాని నగర్ లో నివాసం ఉంటున్న శ్రీనివాస్ గారి కుమార్తె హర్షవర్ధని గోపీల పెళ్లి వేడుకలలో కుత్బుల్లాపూర్ ఇన్చార్జి శ్రీ కొల్లాన్ హనుమంత రెడ్డి తో కలిసి వివాహ వేడుకల్లో పాల్గొని వధూవరులను ఆశీర్వదించిన మాజీ టి పి సి సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ నాయకులు చంటి రెడ్డి పున్నారెడ్డి. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సంజీవరెడ్డి కాంగ్రెస్ నాయకులు నవాబ్ భవాని నగర్ కాలనీ ప్రెసిడెంట్ గోపాలకృష్ణ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## వివాహా వేడుకలకు హాజరైన టీడీపీ నేతలు...




**ఎమ్మిగనూరు : మే : 11 ( మహాన్ న్యూస్ )** ఎమ్మిగనూరు పట్టణంలో ని ఎన్ ఆర్ ఫంక్షన్ హాల్ లో ఈ రోజు స్టార్ టుడే దినపత్రిక రిపోర్టర్ అబ్దుల్లా కుమారుడు ఇమ్రాన్ వివాహ రిషిప్షన్ ఫంక్షన్ కు టీడీపీ నాయకులు బందేనవాజ్ .దాదా సాహెబ్ .కెఎండి ఫరూక్. గట్టు రఫీక్. ఏపీజేఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు నర్సప్ప .అడ్వకేట్ నూర్ మహమ్మద్ లు హాజరై శుభాకాంక్షలు తెలిపారు

## గ్రామ సర్పంచులకు వినతి పత్రం అందించిన ప్రభుత్వ జూనియర్ కాలేజ్ ప్రిన్సిపాల్.



**మహన్ న్యూస్ మే ( 13)** నిర్మల్ జిల్లా కుబీర్ మండల్.కుబీర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులు తమ గ్రామంలో ఉత్తీర్ణులైన విద్యార్థులకు జూనియర్ కళాశాలలో చేర్పించడానికి కృషి చేయాలని కోరుతూ గ్రామ సర్పంచులకు ప్రభుత్వ జూనియర్ కాలేజ్ ప్రిన్సిపాల్ అధ్యాపకులు వినతి పత్రం అందజేశారు. ఎంపీసీ. బైపీసీ సి ఈ సి. హెచ్ ఈ సి. గ్రూపులు . జూనియర్ కళాశాలలో ఉచిత ప్రవేశము. ఉచిత పుస్తకాలు . స్కాలర్ షిప్ సౌకర్యం. బస్ పాస్ సౌకర్యం. వచ్చే విద్య సంవత్సరంలో మధ్యాహ్న భోజనం అమలు. నాణ్యమైన విద్య వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ. సైన్స్ విద్యార్థులకు ల్యాబ్ సౌకర్యం. డిజిటల్ బోర్డులు. విశాల గదులు. జిల్లా స్థాయి అత్యుత్తమ ర్యాంకులు సాధిస్తున్న ఏకైక కళాశాల అన్నారు. వినతిపత్రం అందించిన వారిలో ప్రభుత్వ జూనియర్ కాలేజ్ ప్రిన్సిపాల్ అధ్యాపకులు పాల్గొన్నారు

## శ్రీ శ్రీ రవి శంకర్ కి జన్మదిన శుభాకాంక్షలు అభినందనలు తెలుపుతూ కర్నాటి మనోహర్




**మహాన్ న్యూస్ ప్రతినిధి అయిల్ల నర్సింహా గౌడ్ మహేశ్వరం** నేడు శ్రీ శ్రీ రవి శంకర్ ఆధ్యాత్మిక నాయకుడు రవిశంకర్ గారి జననము, 13,5,1956, భారతీయ ఆధ్యాత్మిక గురువు అతన్ని తరచుగా శ్రీశ్రీ అని గురూజీ అని గురుదేవ్ అని పిలుస్తారు అతను 1981లో ఆర్ట్ ఆఫ్ లివింగ్ ఫౌండేషన్ను స్థాపించినాడు అది ప్రజలకు సామాజిక సహాయాన్ని అందించే స్వచ్ఛంద సంస్థను స్థాపించినాడు ఇది సహాయక చర్యలు గ్రామీణ అభివృద్ధిలోని నిమగ్నమై ఉంది ఆర్ట్ ఆఫ్ లివింగ్ శాఖలు ప్రపంచవ్యాప్తంగా ఉన్నవి ప్రధాన శాఖ బెంగుళూరు సమీపంలోని జక్కురు వద్ద ఉంది వీరు కనుగొన్న సుదర్శన క్రియ బహు ప్రసిద్ధం వీరి యొక్క వయస్సు 70 సంవత్సరములు పాపనాశం గ్రామం తమిళనాడు రాష్ట్రం భారతదేశంలో జాతీయత భారతీయుడు జీవిత విశేషాలు రవిశంకర్ తమిళనాడులోని పాపనాశనంలో విశాలాక్షిరత్నం ఆర్ఎస్ వెంకటరత్నం దంపతులకు జన్మించినాడు ఈయనకు భానుమతి నరసింహన్ అనే సోదరి ఉంది అతను పుట్టినది ఆదివారం కావడంతో రవి అని 8వ శతాబ్దపు హిందూ గురువు అయిన ఆది శంకరుడు పేరు మీదుగా శంకర్ అని పెట్టారు రవిశంకర్ పుట్టినది ఆది శంకరుడు పుట్టిన రోజు అని అతని మొదటి గురువు వేద పండితుడు మహాత్మా గాంధీ యొక్క సన్నితుడు అయిన సుధాకర్ చతుర్వేది రవిశంకర్ బెంగళూరు విశ్వవిద్యాలయానికి అనుబంధంగా ఉన్న సెయింట్ జోసెఫ్ కళాశాల నుండి బ్యాచిలర్ ఆఫ్ సైన్స్ పట్టా పొందాడు గ్రాడ్యుయేషన్ తర్వాత శంకరు తన రెండవ గురువు మహర్షి మహేష్ యోగి తో కలిసి ప్రయాణించాడు ప్రసంగాలు చేయడం వేద శాస్త్రాలపై సమావేశాలు ఏర్పాటు చేయడం భారతీయ ధ్యానం ఆయుర్వేద కేంద్రాలను ఏర్పాటు చేయడం వంటివి చేశాడు 1980 దశకంలో శంకరు ప్రపంచవ్యాప్తంగా ఆధ్యాత్మికపై ఆచరణాత్మక అనుభవ పూర్వక కోర్సులను ప్రారంభించాడు 1982లో కర్ణాటక రాష్ట్రంలోని నిషేయోగ లోని బద్రి నది ఒడ్డున పది రోజుల నిశ్శబ్దం తరువాత తన సుదర్శన క్రియ అనే లయబద్ధమైన శ్వాస సాధన తనకు చేకూరిందని చెప్పాడు నేను దానిని నేర్చుకున్నాను నేర్పించడం ప్రారంభించాను అని అన్నాడు 1983 స్విజర్లాండ్ లో శంకర్ తన మొట్టమొదటి ఆర్ట్ ఆఫ్ లివింగ్ కోర్సును ప్రారంభించాడు 1986లో ఉత్తర అమెరికా లో మొట్టమొదటి కోర్స్ కోసం అతను కాలిఫోర్నియా లోని యాపిల్ వ్యాలీకి వెళ్ళాడు, ఈరోజు రవిశంకర్ గారి జన్మదిన సందర్భంగా వారికి మరొక్కసారి అభినందనలు శుభాకాంక్షలు తెలియజేస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం ప్రజాసేవకుడు బీసీ ఉద్యమ నాయకుడు ఆల్ ఇండియా వీవర్స్ ఫెడరేషన్ కోర్ కమిటీ సభ్యులు కర్నాటి మనోహర్ మహేశ్వరం మరియు మహేశ్వరం నియోజకవర్గ ఫ్యూచర్ సిటీ జేఏసీ గౌరవ అధ్యక్షులు కర్నాటి

EDITED, PRINTED PUBLISHED AND OWNED BY EDA. SUJATHA, PRINTED AT, H. No. 4-24,Kollapadakal, Maheswaram mandal. Rangareddy district. Telangana. 509325.
PUBLISHED AT H. No. 4-24,Kollapadakal, Maheswaram mandal. Rangareddy district. Telangana. 509325. EDITOR : EDA. SUJATHA RNI NO : APTEL/2022/82921, CELL NO: 76740 77551